క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

కోదాడరూరల్ : మండలంలోని చిమిర్యాలకు చెందిన జిల్లా శ్రీకాంత్‌తో పాటు ఆయన కుమార్తె లాస్య కోదాడ శివారులో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం గ్రామానికి చెందిన గఫూర్ మేస్త్రి, వల్లపుదాస్ సురేష్‌ల ఆధ్వర్యంలో మృతుడి భార్య నాగమణికి రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు. కుటుంబసభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జానకి, నాగేశ్వరరావు, రాజేంద్ర, ఉపేంద్ర, ఆశ్రఫ్, మోహన్‌రావు, మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామాలయంలో సోమవారం 16 రోజుల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన పురోహితుడు నెమ్మాని వెంకటరమణ, ఆలయ ప్రధాన అర్చకుడు ఆశీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పంచామృతాభిషేకాలు, గణపతి పూజ, పుణ్యావచనం తదితర పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివార్లను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

కోదాడరూరల్ : వేసవికాలంలో రైతులు విద్యుత్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెంపాపిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మండలంలోని రామలక్ష్మీపురం, బీక్యాతండాలో విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రస్తుతం పంటలు లేనందున అగ్రికల్చర్ ఫీడర్‌లోని ట్రాన్స్‌ఫార్మర్‌ను అవసరం ఉంటే తప్పా ఆన్ చేయవద్దని కోరారు. ట్రాన్స్‌ఫార్మర్లను ఆన్‌లో ఉంచడంతో గాలులకు విద్యుత్‌వైర్లు తెగి గేదెలు, మూగ జీవాలు మృతి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలకు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే ఆస్కారం కూడా ఉందని అన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

హుజూర్‌నగర్ : పట్టణంలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక కోదాడ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పి.వెంకటేశ్వర్లు, బి.వీరన్న, వి.మహేష్, ఎం.శైలజ, నరసింహారావు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరికొయ్యలకు నిప్పు పెట్టొద్దు

చిలుకూరు : రైతులు తమ పొలాల్లోని వరి కొయ్యలకు నిప్పు పెట్టొద్దని ఎంపీడీఓ గిరిబాబు సూచించారు. సోమవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల హరితహారం చెట్లు దగ్ధమవుతున్నాయని తెలిపారు. ఎండలు మండిపోతున్నందున అగ్ని ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరైనా వరి కొయ్యలకు నిప్పు పెడితే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

తైక్వాండోలో ప్రతిభ చూపిన విద్యార్థికి అభినందన



గమన్‌రెడ్డిని సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన కొణతం గమన్‌రెడ్డిని సోమవారం రాత్రి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు మాట్లాడుతూ చిన్నారి గమన్‌రెడ్డి అంచలంచెలుగా ఎదిగి ఒలంపిక్ పోటీల్లో పతకాలు సాధించి ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, రావులపల్లి ప్రసాద్, కొణతం సీతారాంరెడ్డి, శ్రీరాంరెడ్డి, రామస్వామి, క్రాంతికుమార్, సత్యనారాయణ, సూర్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, యూసుఫ్, విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

లింగయ్య సేవలు మరవలేనివి

మోతె : దైద లింగయ్య సేవలు మరువలేనివని గ్రామీణ పేదల సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ విప్లవకారుల సమైక్యతా కేంద్రం యూసీసీఆర్ఐ (ఎంఎల్) జిల్లా నాయకుడు పోలెబోయిన ముత్తయ్య అన్నారు. నామవరంలో దైద లింగయ్య (65) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడిగ యర్రయ్య, కమ్యూనిస్టు పార్టీ నాయకులు దండ లింగయ్య, గోలి కృష్ణ, మాజీ సర్పంచ్ తండు మల్సూర్, యల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు రాక.. కుటుంబాలు గడవక

- గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు అందక పది నెలలు
- వెట్టిచాకిరి చేస్తున్నా ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆవేదన
- ప్రతినెలా నిత్యావసర వస్తువులు కొనేందుకు ఇబ్బందులు



నడిగూడెంలో బోరు రిపేరు చేయిస్తున్న పంచాయతీ కార్మికులు

నడిగూడెం : మండలంలోని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు (మల్టీ పర్పస్) గత కొద్ది నెలలుగా వేతనాలు రావడం లేదు. దీంతో వారి కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారు. రాత్రింబవళ్లు పనులు చేస్తున్నా ప్రభుత్వం తమపై చిన్నచూపు చూస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పు చేసి మరీ తమ కుటుంబాలను సాకుతున్నామని అంటున్నారు. అయితే నడిగూడెం మండల కేంద్రంతో పాటు బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశ్వాపురం, కరివిరాల, కాగిత రామచంద్రాపురం, నారాయణపురం, సిరిపురం, వల్లాపురం, శ్రీరంగాపురం, చాకిరాల, రత్నవరం, తెల్లబల్లి, ఎకలాస్‌ఖాన్‌పేట, రామాపురం గ్రామాల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో మొత్తం 55 మంది మల్టీపర్పస్ వర్కర్లు పని చేస్తున్నారు. వీరికి నెలకు రూ.9500లు వేతనాలు చెల్లించాల్సి ఉంది. కాగా, నడిగూడెంలో 10 నెలలుగా కార్మికులకు వేతనాలు రావడం లేదు. అలాగే రామాపురంలో 6 నెలలుగా, కాగితరామచంద్రాపురంలో 6 నెలలుగా, సిరిపురంలో 6 నెలలుగా, వల్లాపురంలో 6 నెలలుగా, బృందావనపురంలో 7 నెలలుగా, నారాయణపురంలో 2 నెలలుగా, చెన్నకేశ్వాపురంలో 7 నెలలుగా, తెల్లబల్లిలో 10 నెలలుగా, ఎకలాస్‌ఖాన్‌పేటలో 6 నెలలుగా గ్రామ పంచాయతీ వర్కర్లకు వేతనాలు అందలేదు.

రాత్రి సమయంలోనూ విధులు..

మండల వ్యాప్తంగా గల గ్రామ పంచాయతీల్లో కార్మికులు పారిశుద్ధ్య పనులు, వాటర్‌మెన్‌గా, ఎలక్ట్రీషియన్, ట్రాక్టర్ డ్రైవర్, కారోబార్ వంటి పనులు చేస్తున్నారు. మేజర్ గ్రామ పంచాయతీల్లో 6 నుంచి 8 మంది, చిన్న గ్రామ పంచాయతీల్లో నలుగురు నుంచి ఐదుగురు కార్మికులు పని చేస్తున్నారు. ప్రస్తుత వేసవిలో ఉదయం ఐదు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు, ఒక్కోసారి రాత్రి వరకు పనులు చేస్తున్నామని కార్మికులు చెబుతున్నారు. అయితే గత కొద్ది రోజులుగా వరి కొయ్యలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటిస్తుంటే ఆ మంటలను ఆర్పడం కోసం తమను సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలనడంతో రాత్రి సమయంలో కూడా విధులు నిర్వహిస్తున్నామని చెబుతున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి తమకు చెల్లించాల్సిన వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలని పంచాయతీ కార్మికులు వేడుకుంటున్నారు.

కుటుంబం గడవడం కష్టంగా మారింది



గత 10 నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా మారింది. మేమందరం నెలసరి వేతనాలపైనే ఆధారపడి జీవిస్తున్నాం. వేతనాలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నాం.

– ఎల్.ఉపేంద్ర, పంచాయతీ కార్మికురాలు, నడిగూడెం

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



గత 10 నెలలుగా వేతనాలు మంజూరు కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. తక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్నా ప్రభుత్వం మాపై నిర్లక్ష్యం వహిస్తోంది. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించి ఆదుకోవాలి.

– చిమట నాగరాజు, పంచాయతీ కార్మికుడు, నడిగూడెం

బీజేపీ పాలనలో సంతోషంగా ప్రజలు



హుజూర్‌నగర్ : కాషాయం కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న చల్లా శ్రీలత

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : పదేళ్ల బీజేపీ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా శ్రీలత అన్నారు. సోమవారం చింతలపాలెం మండలం శోభనాద్రి గూడెంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. వారికి ఆమె కాషాయం కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్ కోసం ప్రజలు బీజేపీకి ఓటువేయాలని కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు కాటిబోయిన లింగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ అంబళ్ల నరేష్, బూత్ అధ్యక్షుడు వనపర్తి రామారావు, నాయకులు బత్తుల నరేష్, పరికల వెంకటనాయుడు, వెంకటేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ‘ఉపాధి’ పనులు



గంటవారిగూడెంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు

నేరేడుచర్ల : మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పెంచికల్‌దిన్న గ్రామ పంచాయతీ పరిధిలో గల గంటవారిగూడెం, తెలగ రామయ్యగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు పెంచికల్‌దిన్న చెరువు నుంచి చింతకుంట చెరువుకు వెళ్లే ప్రధాన కాలువ పూడికతీత పనులు చేస్తున్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి



మునగాలలో మాట్లాడుతున్న బుర్రి శ్రీరాములు

మునగాల : పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించి మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం సీనియర్ నాయకుడు బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లపాటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన సీపీఎం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి ప్రజలను ఇబ్బంది పెడుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించిందని ఆరోపించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎలక నరేందర్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ నాయకులు జూలకంటి విజయలక్ష్మి, దేశిరెడ్డి జ్యోతి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీకాలనీలో నీటి కొరత



ఆటోలో నీటిని తెచ్చుకుంటున్న ఎస్సీకాలనీ వాసి

నడిగూడెం : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో తాగు నీటి కొరత ఏర్పడింది. రెండు రోజులకు ఒక సారి చాలీచాలని నీటిని సరఫరా చేస్తున్నారని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆ కాలనీకి చెందిన సీమ ప్రభుదాసు తన ఆటోలో కిలో మీటరు దూరాన ఉన్న బస్టాండ్ సెంటర్‌లోని తాగు నీటి ట్యాంకు నుంచి నీటిని తెచ్చుకుంటున్నాడు. సంబంధిత అధికారులు స్పందించి కాలనీలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీవి అమలుకాని హామీలు



హుజూర్‌నగర్‌రూరల్ : అమరవరంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సైదిరెడ్డి, తదితరులు



మఠంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

గరిడేపల్లి : కాంగ్రెస్ పార్టీవి అమలుకాని హామీలని, అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం గరిడేపల్లి మండలంలోని పానుగోడు గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చామకూరి అంజి, రాంసైదులు, నందిపాటి సత్తయ్య, పిచ్చయ్య, ఏపూరి వినోద్, వీరంరెడ్డి శంభిరెడ్డి, కీత రామారావు, సీతారాంరెడ్డి, సైదిరెడ్డి, అంజి, వెంకటేశ్వర్లు, శోభన్‌బాబు, ఇసాక్, మాశెట్టి శ్రీహరి, సుధీర్, వెంకటేశ్వర్లు, నాగరాజు, నారాయణ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌ను ఓడించాలి

హుజూర్‌నగర్ : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌ను పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. నల్లగొండ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని 1, 2వ వార్డుల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ అమర్‌గౌడ్, జక్కుల నాగేశ్వరావు, నగేష్ రాథోడ్, తండు సాయిరాం, కోల శ్రీనివాస్, ములకపల్లి రాంబాబు, తోట భిక్షం, చంటి, పెద్దిపుష్ప, బానోతు వెంకటేశ్వర్లు, అంజి, రవీందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలి


హుజూర్‌నగర్‌రూరల్ : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి కోరారు. ఈమేరకు సోమవారం మండలంలోని అమరవరంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాతాఅంజిరెడ్డి, కామిశెట్టి వెంకటేశ్వర్లు, లింగారెడ్డి బాలసైదులు, మట్టారెడ్డి, గురువారెడ్డి, రాజశేఖర్, పిచ్చిబాబు, నాగేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం


మఠంపల్లి : బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం మఠంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్, ఎంపీటీసీ సైదమ్మ, డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము కరుణాసైదులు, మాజీ ఎంపీటీసీ దాసరి వెంకటరమణ, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పోతబత్తిని శ్రీనివాస్, సైదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రామచంద్రయ్య, బాలునాయక్, మట్టయ్య, బడేసాబ్, వెంకటరెడ్డి, రామాంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

పాలకవీడు : బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి కోరారు. సోమవారం రావిపహాడ్ గ్రామంలో మండల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ యరగ్ల సత్యనారాయణరెడ్డి, పసుపులేటి సైదులు, తాటికొండ వెంకటరెడ్డి, మంద నాగయ్య, రామారావు, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, కోటిరెడ్డి, సుందర్‌రావు పాల్గొన్నారు.



పాలకవీడు : రావిపహాడ్‌లో..



గరిడేపల్లి : పానుగోడులో..

బీజేపీ గెలిస్తేనే దేశం అభివృద్ధి



వేణుగోపాలపురంలో ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

నడిగూడెం : పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జి బండారు కవిత కోరారు. సోమవారం నడిగూడెం మండలంలోని వేణుగోపాలపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, నాయకులు బండారు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

సూర్యాపేట : సూర్యాపేట పట్టణ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు 10 మంది సోమవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సంకినేని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మెరుగు లక్ష్మణ్, శిరసనగండ్ల శ్రీను, ఎండీ సైదా, గుగులోత్ ఉపేందర్, పాముల సతీష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబిద్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, మాజీ కౌన్సిలర్ రంగినేని లక్ష్మణరావు, పట్టణ నాయకుడు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని అడివెంల, తిమ్మాపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, డీపీఎం లక్ష్మీనారాయణ సోమవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లను పరిశీలించారు. కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులను కోరారు. వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వలిశెట్టి మల్లేష్, వీఓఏ దేవరకొండ విజయ, కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రతిభ వెలికితీసేందుకే శిక్షణ శిబిరం

- అదనపు ఎస్పీ సుంకి సురేందర్‌రెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అదనపు ఎస్పీ సుంకి సురేందర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లు జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, హైదరాబాద్ అదనపు ఎస్పీ సుంకి సురేందర్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని క్యాంప్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కబడ్డీ వేసవి శిక్షణ శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందుతాయని చెప్పారు. క్రీడాకారులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారులు దేవరం రవీందర్‌రెడ్డి, బెల్లంకొండ చిరంజీవి, మస్తాన్, మురళి, పీఈటీ సునీల్, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఈదురుగాలుల బీభత్సం.. రైతన్నకు నష్టం



గరిడేపల్లి: కల్మలచెరువులో కాయలు రాలిన మామిడిచెట్టు వద్ద దీనంగా కూర్చున్న రైతు వెంకటరమణారెడ్డి

నేరేడుచర్ల : మండలంలో ఆదివారం రాత్రి వీచిన ఈదురుగాలులకు అపార నష్టం జరిగింది. బక్కయ్యగూడెంలో రైతు కరుణం నర్సయ్యకు చెందిన 4 ఎకరాల మామిడి తోటలో రెండు టన్నులు, కరుణం అరవింద్‌కు చెందిన మామిడి తోటలోని రెండు టన్నుల మామిడికాయలు నేలరాలాయి. దీంతో సుమారు రెండున్నర లక్షల నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ నగర్ వద్ద గాలిమిషన్ డబ్బా ఈదురుగాలులకు పక్కనే ఉన్న ఆర్‌సీ కాలువలో పడింది. మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ లైన్లపై చెట్లు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.



నేరేడుచర్ల : గాలికి ఎన్‌టీఆర్ కాలనీలోని కాలువలో పడిన గాలి మిషన్ డబ్బా

కల్మలచెరువులో నేలరాలిన మామిడి

గరిడేపల్లి : మండలంలో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో కల్మలచెరువు గ్రామానికి చెందిన రైతు దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డికి చెందిన నాలుగు ఎకరాల మామిడి తోటలోని మామిడి కాయలు నేలరాలాయి. దీంతో సుమారు రూ.లక్ష 20 వేలు నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎస్ఐ సురభి రాంబాబు

చిలుకూరు : వలంటీర్లు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని ఎస్ఐ సురభి రాంబాబు, ఎంపీడీఓ గిరిబాబు కోరారు. సోమవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికలపై వలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13వ తేదీన జరిగే ఓటింగ్ రోజు పోలింగ్ బూత్‌ల వద్ద విధులు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద జాగ్రత్తగా ఉంటూ ఎప్పటికప్పుడూ పోలీసులకు, ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



కోదాడరూరల్ : కూచిపూడిలో ప్రచారం చేస్తున్న మండలపు శేషు, నాయకులు



మునగాల : నేలమర్రిలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వివిధ వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

చిలుకూరు : కాంగ్రెస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని దూదియాతండా, జానకీనగర్, నారాయణపురం తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించాలి


కోదాడరూరల్ : పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని కూచిపూడిలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ మండలపు శేషు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గతంలో బీఆర్ఎస్ చేసిన అవినీతి, బీజేపీ మత రాజకీయాలపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శెట్టి విజయ్‌భాస్కర్, పూర్ణ, సుందర్‌రావు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మునగాల : కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని ఈదులవాగుతండా, నేలమర్రి, వెంకట్రాంపురం గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ముందుగా ఈదులవాగుతండాలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్‌రెడ్డి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కొప్పుల జైపాల్‌రెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, వేనేపల్లి వీరబాబు, కాలె సామియేలు, ఎలక శ్రీలతారెడ్డి, దేవినేని రవి, కేతిరెడ్డి మోహన్‌రెడ్డి, గరిణె శ్రీధర్, కాసర్ల శ్రీనివాస్, బచ్చు అశోక్, గ్రామ శాఖల అధ్యక్షులు నాగరాజు, సతీష్‌రెడ్డి, బిట్టు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


మఠంపల్లి : కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం మఠంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లు ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, కొత్తపల్లి కృపానందం, కర్నె రమణావెంకటేశ్వర్లు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దైదా రాయలు, మహేష్‌గౌడ్, హనుమంతుగౌడ్, శౌరి, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, రత్నం, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రచారం

నేరేడుచర్ల : కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో సోమవారం పాత నేరేడుచర్లలోని ఒకటవ వార్డు, నేరేడుచర్లలోని 14, 15వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, సీపీఐ నేత ధనుంజయ నాయుడు, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, ఇండియా కూటమి నాయకులు ఆకారపు వెంకటేశ్వర్లు, తాళ్ల సురేష్‌రెడ్డి, పోరెడ్డి లింగారెడ్డి, పాల్వాయి కృష్ణమూర్తి, సైదులు, శ్రీను, రమాదేవి, నటరాజ్, రామ్మూర్తి, ఇంతియాక్, కొనతం సీతారాంరెడ్డి, నగేష్, వెంకట్‌రెడ్డి, మారయ్య, తదితరులు ఉన్నారు.



నేరేడుచర్లలో..



చిలుకూరు : జానకీనగర్‌లో..

తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మృతి

అర్వపల్లి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కుంచమర్తి గ్రామ మాజీ సర్పంచ్ మన్నె దశరథ అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో సోమవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తదితరులు అతడి మృతదేహానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ రామ్మూర్తియాదవ్ తదితరులు ఉన్నారు.